

అంబరాన్ని తాకిన సిరిమాను సంబరం

గుర్ల, మే 21: కెల్ల గ్రామంలో అసిరితల్లి గ్రామదేవత పండగ మంగళవారం కన్నులపండువగా సాగింది. భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అందరి ఇళ్లకు బంధువులు, స్నేహితులు అధికంగా రావడంతో గ్రామం కిక్కిరిసిపోయింది. సిరిమానోత్సవాన్ని తిలకించడానికి భక్తులు పోటెత్తారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకున్నారు.



బొబ్బిలిలో సందడే సందడి

● అంగరంగ వైభవంగా జంట రథమానోత్సవాలు ● విశేషంగా తరలివచ్చిన భక్త జనం


పాత బొబ్బిలి సరే పోలమ్మ


గొల్లపల్లి దాడితల్లి


సాలూరు రూరల్ (బొబ్బిలి), మే 21: బొబ్బిలిలో ఒకేసారి ఇరు గ్రామదేవతల పండగలతో సందడే సందడి కనిపించింది. రెండేళ్లకోకసారి నిర్వహించే పాత బొబ్బిలి సరే పోలమ్మ రథమానోత్సవం, ఏటా నిర్వహించే 12 గ్రామాల దేవత గొల్లపల్లి దాడితల్లి రథమానోత్సవం ఈసారి మంగళవారం పడ్డాయి. దీంతో బొబ్బిలి భక్తజనంతో కిటకిటలాడింది. పాత బొబ్బిలిలో సరే పోలమ్మను బొబ్బిలి రాజకు టుంబీకులు ఆర్‌వీఎస్ సుజయరంగరావు, ఆర్‌వీఎస్‌కేకే రంగారావు (బేబీనాయన)లు దర్శించుకొని రథమాను వద్ద కొబ్బరికాయ కొట్టారు. రథమానును బొబ్బిలి అఖిల్ అధిరోహించారు. అనంతరం తిరువీధి నిర్వహించారు. సరే పోలమ్మకు భక్తులు నీరాజనాలందించారు. ఇక గొల్లపల్లి నుంచి దాడితల్లి రథమానోత్సవం తిరువీధి ప్రారంభమయ్యింది. రథమానును బత్తిన శంకరరావు అధిరోహించారు. రథమాను బొబ్బిలిలో పలు వీధుల్లో తిరిగింది. రథమానోత్సవం తిలకించడానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రథమానోత్సవాలు సందర్భంగా పాత బొబ్బిలి, బొబ్బిలిలో బళ్లవేషాలు (దేవతా మూర్తుల వేషధారణలు), వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కాగా రెండు పండగలు జరుగుతుండగా వర్షం పడడంతో భక్తులు కొంత ఇబ్బంది పడ్డారు.


బొబ్బిలిలో రథమాను దర్శనానికి వచ్చిన భక్తులు

రెండు నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందన్న సమయంలో శృంగవరపుకోట మండలంలోని జిందాల్ పరిశ్రమకు సేకరించిన భూముల్లో ఎంఎస్ఎంఈ (మైక్రో.. స్మాల్.. మీడియం ఎంటర్ ప్రైజెస్) పార్కు ఏర్పాటుకు కేబినెట్‌లో చర్చకు పెట్టారు. ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేసేందుకు మంత్రి మండలి ఆమోదించిందన్న ప్రచారమూ జరిగింది. భూమి పూజకు సీఎం జగన్ వస్తున్నారంటూ స్థానిక రెవెన్యూ అధికారులు హడావిడి కూడా చేశారు. ఎన్నికలు రావడం..పోవడం జరిగిపోయింది. ఎంఎస్ఎంఈ పార్కుకు సంబంధించి ఒక అడుగు కూడా పడలేదు. ఎన్నికల్లో లబ్ధికోసం ప్రభుత్వం ఆడిన ఒక జగన్నాటకంగా స్థానికులు భావిస్తున్నారు.

\- శృంగవరపుకోట

ఎంఎస్ఎంఈ పార్కు రానట్టేనా?



ఎస్.కోట మండలం కిల్తంపాలెంలో సేకరించిన భూముల్లో ఏర్పాటు చేసిన జిందాల్ పరిశ్రమ సూచిక బోర్డు

- ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు కేబినెట్‌లో చర్చ
- ఎస్.కోటలో భూమి పూజకు సీఎం వస్తున్నారంటూ ప్రచారం
- ఈ పార్కులో పెట్టే పరిశ్రమల వివరాలు మాత్రం గోప్యం
- జిందాల్ యాజమాన్యంతో కలిసి ఆడిన జగన్నాటకం

ఎస్.కోటలో జిందాల్ పరిశ్రమ ఏర్పాటు ఓ కలగా మిగిలిపోయింది. చాలా సంవత్సరాల కిందట భూములిచ్చిన రైతులు తీవ్ర నిరాశతో ఉన్నారు. నేతలకు, అధికారులకు ఎన్నో విన్నపాలు ఇచ్చి విసిగిపోయారు. ఈ విషయం గుర్తించిన ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో ఆయా గ్రామాల ఓట్లు పడవన్న భయంతో ఎన్నికలకు రెండు నెలల ముందు ఎంఎస్ఎంఈ పార్కును తెరపైకి తీసుకొచ్చింది. పార్కులో పెట్టే పరిశ్రమల వివరాలను మాత్రం బయటకు చెప్పలేదు. కాగా ఐదేళ్లగా ఈ భూముల్లో ఎటువంటి పరిశ్రమ నిర్మించేలా చర్యలు చేపట్టని ప్రభుత్వం ఇప్పుడు ఈ పార్కును ఏర్పాటు చేస్తామని చెప్పినా ఆ మాటలను రైతులు విశ్వసించ లేదు. వారు భావించినట్టే జరిగింది. ఎన్నికలు అయిపోయినా నేటికీ ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు ఎలాంటి అడుగు పడలేదు.

సీఎం జగన్ తండ్రి వైఎస్‌రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2004 నుంచి 2009 వరకు ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో జిందాల్ భూ సేకరణ జరిగింది. రైతులకు ఇష్టం లేకపోయినా అప్పటి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకుల సహకారంతో బలవంతంగా భూములు తీసుకున్నారు. ఇలా జిందాల్ సౌత్ వెస్ట్ అల్యూమినా పరిశ్రమ (జిందాల్) స్థాపనకు శృంగవరపుకోట మండలం కిల్తంపాలెం, మూలబొడ్డవర, చినఖండేపల్లి, చీడిపాలెం, ముషిడిపల్లి గ్రామ పరిధిలో దాదాపు 600 కటుంబాల నుంచి 1127.76 ఎకరాల వరకు సేకరించారు. ఇందులో ప్రభుత్వ భూములు 208.54 ఎకరాలు, డి.పట్టా భూములు 919.22 ఎకరాలు వరకు వున్నాయి. ఈ భూమలన్నింటినీ 2008లో ప్రభుత్వం జిందాల్ పరిశ్రమకు రిజిస్ట్రేషన్ చేసింది. పరిశ్రమలో ఉద్యోగంతో పాటు ఇళ్లు లేని వారికి నివాసాలు, విద్యుత్ సదుపాయంతో రోడ్లు, సామాజిక భవనం, ఉపాధి అవకాశాల మెరుగుకు శిక్షణ కేంద్రం, ఆరోగ్య కేంద్రం, చైల్డ్ కేర్ సెంటర్, చిన్న పిల్లల సంరక్షణతో పాటు ప్రాథమిక పాఠశాల, వర్కుషాప్‌ల నిర్వహణకు స్థలాలు, ఆటస్థలాలు, పశువుల సంరక్షణకు స్థలం ఇలా అనేక సదుపాయాలు కల్పిస్తామని వాగ్దానాలు చేశారు. భూమిని ఇవ్వబోమని రైతులు పేచీ పెట్టినా ప్రభుత్వం తీసుకొనేందుకు సిద్ధపడుతుండడంతో చేసేదేమీలేక ఎకరాకు రూ.2,00500 చొప్పున పరిహారం తీసుకొని భూములు వదులుకున్నారు.

● కాగా పరిహారానికి సరిసమానమైన సొమ్మును పరిశ్రమలో షేర్లుగా పెడతామని యాజమాన్యం మాటిచ్చింది. ఇదంతా జరిగి పదిహేనేళ్లయినా సేకరించిన భూమిలో ఇంతవరకు కనీసం పునాదిరాయి కూడా పడలేదు. పరిశ్రమ స్థాపన జరిగితే ఉద్యోగమొస్తుందని అప్పటి నుంచి నిర్వాసిత కుటుంబాలు ఆశగా ఎదురు చూస్తున్నాయి. జీవనోపాధిగా వున్న భూమిని కోల్పోవడంతో పాటు పరిశ్రమ నిర్మాణం లేకపోవడంతో ఉద్యోగం చేసేందుకు అవకాశం లేక నిర్వాసిత కుటుంబాలు కూలీలుగా మారారు. పిల్లలకు సరైన చదువు చెప్పించలేకపోతున్నారు. అన్ని విధాల ఈ రైతు కుటుంబాలు నష్టపోయాయి.


ఎస్.కోట: కిల్తంపాలెం జిందాల్ పరిశ్రమకు సేకరించిన భూములు

బాక్సైట్ తవ్వకాలను నిషేధించిన టీడీపీ ప్రభుత్వం..

ఈ పరిశ్రమకు అవసరమైన ముడిసరుకు బాక్సైట్. ఇది ఉమ్మడి విశాఖ జిల్లా అరకు, అనంతగిరి కొండల్లో లభ్యమవుతుంది. దీన్ని తవ్వేందుకు అక్కడ నివశిస్తున్న గిరిజనులు ఒప్పుకోలేదు. తిరుగుబాటు చేశారు. ఈతవ్వకాలతో పర్యావరణానికి జరగనున్న నష్టాన్ని గ్రహించిన విభజిత ఆంధ్రప్రదేశ్‌కు తొలి సీఎంగా వ్యవహరించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బాక్సైట్ తవ్వకాలను నిషేధించారు. ఈ పరిణామంతో ఇక ఎస్.కోటలో పరిశ్రమను ఏర్పాటు చేసే పరిస్థితి కనిపించకపోవడంతో భూములను తిరిగివ్వాలని రైతులు అప్పటి నుంచి డిమాండ్ చేస్తున్నారు. వారి ఆశలను ఆదిలోనే తుంచేందుకు పరిశ్రమ యాజమాన్యం కొత్త ఎత్తుగడ వేసింది. ఎంఎస్ఎంఈ పార్కును నిర్మిస్తామని చెబుతూ వచ్చింది.

నవంబరులో రైతుల సమావేశం..

2023 నవంబరు నెలలో నిర్వాసిత రైతులంతా సమావేశమయ్యారు. జిందాల్ పరిశ్రమ నిర్మాణం చేపట్టకుంటే భూములు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వంతో చర్చించాలని ఎమ్మెల్సీ రఘురాజుకు సూచించారు. ఈ విషయం తెలుసుకున్న జిందాల్ యాజమాన్యం పావులు కదిపింది. ఇందుకు వైసీపీ ప్రభుత్వం సహకరించింది. జిందాల్‌కు సేకరించిన భూముల్లో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మిస్తామని నమ్మబలికారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు నెలరోజుల ముందువరకు ఈ పార్కు నిర్మాణం చేపడతామంటూ ఆశచూపారు. కానీ ఏమీ చేయలేదు.


జేఎన్‌టీయు గురజాడ వర్సిటీ

కౌంటింగ్ కేంద్రాలకు పరిశీలకుల నియామకం

కలెక్టరేట్, మే 21: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలకు ఎన్నికల కమిషన్ పరిశీలకులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గురజాడ విశ్వవిద్యాలయం(జేఎన్‌టీయు)లో బొబ్బిలి, విజయనగరం అసెంబ్లీ ఓట్ల లెక్కింపు కేంద్రాలు, లెండి ఇంజినీరింగ్ కాలేజీలో గజపతినగరం, నెల్లిమర్ల, చీపురుపల్లి, రాజాం అసెంబ్లీ ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశారు. బొబ్బిలి నియోజకవర్గానికి అరవింద్‌కుమార్ పండేయ్, చీపురుపల్లికి అబ్దుల్ రఫీబ్ షైక్స్ గజపతినగరం సేహ్నల్ ప్రతాప్ భోసలే, నెల్లిమర్లకు దేబాజిత్ కానీకర్, విజయనగరానికి హనీష్‌ఛబ్రా, రాజాంకు ఆతులు కుమార్, ఎస్.కోటకు సీతారామ్ జాట్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

కొరియర్ పేరుతో కాల్స్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

విజయనగరం క్రైం, మే 21: పెడెక్స్ కొరియర్ పేరుతో వచ్చే కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ దీపిక సూచించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సైబర్ మోసగాళ్లు ప్రజల మొబైల్స్‌కు ఫోన్ చేసి తాము పెడెక్స్ బ్లూ డాట్ కొరియర్ నుంచి మాట్లాడుతున్నామని... ఆధార్, ఫోన్ నెంబరు, చిరునామా తెలియజేస్తూ మనం బుక్ చేసిన కొరియర్ పార్సిల్లో నిషేధిత మారక ద్రవ్యాలు ఉన్నాయని చెబుతారని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసగాళ్లు తమను పోలీస్ అధికారిగా, సీబీఐ అధికారిగా పరిచయం చేసుకుంటూ నకిలీ ఐడీని పంపిస్తున్నారన్నారు. అలాగే సీబీఐ, టాస్క్ ఫోర్స్ పోలీసు అధికారులకు లైను కలుపుతామని చెప్పి వేరే వ్యక్తులకు ఫోన్ కనెక్ట్ చేస్తారన్నారు. సైబర్ మోసగాళ్లు పంపించిన లింక్‌ను క్లిక్ చేస్తే తమ బ్యాంకు ఖాతాల్లోని డబ్బులు కాజేస్తారన్నారు. అటువంటి కాల్స్‌కు ప్రజలు స్పందించ వద్దని కోరారు. ఆ నెంబర్లను బ్లాక్ చేసి సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాల న్నారు. ఎవరైనా నగదు పోగొట్టుకున్నట్ల యితే 1930కు, నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు.


అమ్మవారి ఆలయంలో రఘురామకృష్ణంరాజు దంపతులు

పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న రఘురామ

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

ఉత్తరాంధ్రుల కల్పవల్లి పైడితల్లి అమ్మవారిని ఉండి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్‌డీఏ అభ్యర్థి రఘురామకృష్ణంరాజు సతీసమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. విజయనగరం చేరుకున్న ఆయన మొదట పైడితల్లి అమ్మవారి గుడికి చేరుకున్నారు. దర్శనం అనంతరం అశోక్ బంగ్లాకు వెళ్లారు. అశోక్‌గజపతిరాజుకు పాదాభివందనం చేశాక పూలమాలతో సత్కరించారు. మొదటిసారి విజయనగరం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. అశోక్ లాంటి మంచి నాయకుడిని కలవడం ఎంతో సంతోషం కలిగించిందని చెప్పారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు, కుమార్తె అదితి గజపతిరాజుతో కూడా మాట్లాడారు. విజయనగరం ప్రత్యేకతలు, రాజకీయ పరిణామాలపై కొద్దిసేపు చర్చించారు. అనంతరం రఘురామకృష్ణంరాజు విలేకరులతో మాట్లాడారు. రాబోయేది ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వమేనని వెల్లడించారు. ఈనెల 13న జరిగిన పోలింగ్ రోజున వైసీపీ మరణించిందని, వచ్చేనెల 4న పెద్ద ఖర్మ జరుగుతుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన తరువాతే రాష్ట్రంలో మళ్లీ శాంతిభద్రతలు గాడిలో పడతాయన్నారు. ఆయన వెంట విశాఖ నార్త్ ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మరాజు, విజయనగరం అభ్యర్థి అదితి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, వర్మ తదితరులు ఉన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలు అందించలేం

● తెగేసి చెబుతున్న నెట్వర్క్ ఆసుపత్రులు ● జిల్లాకు రావాల్సిన బకాయి రూ.70కోట్లు



(విజయనగరం- ఆంధ్రజ్యోతి)

పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్యశ్రీ వైద్య సేవలు ఆగిపోయే ప్రమాదం పొంచి ఉంది. నెట్వర్క్ ఆస్పత్రులకు చెల్లించాల్సిన బిల్లులు భారీగా పేరుకుపోవడమే దీనికి కారణం. ఆరోగ్యశ్రీ సేవలు అందించలేమని నెట్వర్క్ ఆసుపత్రులు స్పష్టం చేశాయి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోషియేషన్ ప్రభుత్వానికి లేఖ ఇచ్చింది. తమకు గతేడాది ఆగస్టు నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అందులో పేర్కొంది.

రాష్ట్ర వ్యాప్తంగా 1500 కోట్ల రూపాయల బకాయిలు ఉన్నట్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లామని యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. జిల్లాలో 19 ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులున్నాయి. వీరికి రూ.70కోట్లు చెల్లించాల్సి ఉంది. ఇంత పెద్ద మొత్తంలో బకాయిలు పడిన కారణంగా ఇక తాము పెట్టుబడులు పెట్టి వైద్యం అందించలేమంటున్నాయి. ఇప్పటికే చాలాసార్లు ఆసుపత్రుల నిర్వాహకులు హెచ్చరికలు జారీ చేశారు. ఆ క్షణానికి ఏదోలా ఒప్పించడం తరు వాత మాట తప్పటం పరిపాటిగా మారింది. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. దీంతో చెల్లింపులు చేయకుండా మరింత ఇబ్బందులకు గురిచేస్తున్న పరిస్థితి కన్పిస్తోంది.

● ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ సేవల పరిధిని పెంచుతున్నట్లు ఓట్ల రాజకీయ ప్రకటన చేసింది. ఇంతవరకు రూ.5లక్షల గరిష్ట పరిమితి ఉండేది. దీనిని రూ.25 లక్షలకు పెంచుతు న్నట్లు జగన్ ప్రకటించారు. క్షేత్రస్థాయిలో చూస్తే పెండింగ్ బిల్లులు చెల్లించలేదు. సంబంధిత సేవలు అందిస్తున్న ఆసుపత్రులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉన్నదానికే చెల్లింపులు చేయని ప్రభుత్వం ఏకంగా రూ.25 లక్షలకు పెంచినట్లు ప్రకటించి ఓట్లు గుంజుకునే ప్రయత్నం చేసిందని సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి.

● గత ప్రభుత్వాలు ఈ పథకాన్ని చక్కగా నడిపించి పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించాయి. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత బిల్లులు సక్రమంగా చెల్లించకపోవటంతో ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులు రోగులకు ఈ పథకం కింద వైద్యం అందించేందుకు విముఖత చూపుతున్నాయి. ఈనెల 22 (బుధవారం) నుంచి వైద్య సేవలు అందించలేమని, నిలిపేస్తున్నామని ప్రకటించాయి. ఈ పరిస్థితిలో పేదల ఆరోగ్య సేవల పరిస్థితి ఏమిటన్నది ప్రభుత్వమే చెప్పాలి. ఎన్నికలు పూర్తయిన తరువాత పరిపాలన గాలికి వదిలేసిన పరిస్థితి కన్పిస్తోంది. అధికార యంత్రాంగం ఎవరికివారే యమునా తీరే అన్నచందంగా ఉంది. సీఎం జగన్ విదేశీ యాత్రలకు వెళ్లిన కారణంగా పరిపాలన స్తబ్దుగా మారిన పరిస్థితి కనిపిస్తోంది.

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.7

పాఠకుని పూర్తి పేరు : ....

డోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

విజయనగరం, పార్వతీపురం మన్యం ఉమ్మడి జిల్లాల్లోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది. మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. విజయనగరం				
2. ఎస్. కోట				
3. గజపతినగరం				
4. నెల్లిమర్ల				
5. చీపురుపల్లి				
6. రాజాం				
7. బొబ్బిలి				
8. సాలూరు				
9. పార్వతీపురం				
10. కురుపాం				
11. పాలకొండ				
మొత్తం:				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : ఎచ్చెర్ల గ్రామం, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా., ఆంధ్రప్రదేశ్., పిన్: 532410

ఎన్‌జీ రంగా వర్సిటీలో కోర్సులు



గుంటూరులోని ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ దూరవిద్య విభాగం- ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఒక్కో కోర్సు వ్యవధి ఎనిమిది వారాలు (రెండు నెలలు). గ్రామీణ రైతులు, మహిళలు, యువత దరఖాస్తు చేసుకోవచ్చు. జూలై నుంచి సెప్టెంబరు వరకు శిక్షణ తరగతులు ఉంటాయి.

కోర్సులు: మిద్దె తోటల పెంపకం, పట్టుపురుగుల పెంపకం, జీవన ఎరువుల పెంపకం.

అర్హత: వయోపరిమితి నిబంధనలు లేవు. తెలుగు చదవడం, రాయడం తెలిసి ఉం డాలి. కంప్యూటర్/ఆండ్రాయిడ్ ఫోన్ ఉండాలి.

శిక్షణ: రిజిస్ట్రేషన్ చేసుకొన్నవారికి పాఠ్య ప్రణాళిక పుస్తకం ఇస్తారు. వారానికి ఒక రోజు చొప్పున మొత్తం ఏడు ఆన్‌లైన్ తరగతులు ఉంటాయి. ఒక్కో తరగతి సమయం 2 గంటలు. ఇందులో క్విజ్‌లు, అసైన్‌మెంట్‌లు నిర్వహిస్తారు. వీటికి అభ్యర్థుల అటెండెన్స్ తప్పనిసరి. అభ్యర్థి ఎంపిక చేసుకొన్న స్టడీ సెంటర్లో ప్రాక్టికల్ తరగతులు ఉంటాయి. కోర్సు పూర్తయిన తరవాత పరీక్ష ఉంటుంది. ఇందులో కనీసం 50 శాతం మార్కులు వస్తేనే సర్టిఫికెట్ ఇస్తారు.

- **దరఖాస్తు ఫీజు:** రూ.1500
- **దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 30
- **చిరునామా:** డీన్(వ్యవసాయం) కార్యాలయం, పరిపాలన భవనం, ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం, గుంటూరు- 522034
- **వెబ్‌సైట్:** www.angrau.ac.in

దిక్సూచి
DIKSUCHI

సీబీఐపీలో పీజీ డిప్లొమా

హరియాణాలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్(సీబీఐపీ)- 'పీజీ డిప్లొమా ఇన్ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ విత్ ఆటోమేషన్ స్కాడా/డీఎంఎస్' ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 60 సీట్లు ఉన్నాయి. ప్రోగ్రామ్ వ్యవధి 26 వారాలు. ఇది జాబ్ ఓరియంటెడ్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్. ఇందులో 75 శాతం థియరీ, 25 శాతం ప్రాక్టికల్ సెషన్స్ ఉంటాయి. స్పాన్సర్డ్, నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ, కౌన్సెలింగ్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, పవర్ ఇంజనీరింగ్ విభాగాల్లో బీఈ/బీటెక్ పూర్తిచేసి ఉండాలి. వయోపరిమితి నిబంధనలు లేవు.

- **చివరి తేదీ:** మే 31
- **వెబ్‌సైట్:** www.cbip.org

SCHOLARSHIP ALERT

ICRO Amrit Internship Programme

Description: ICRO Amrit Internship Programme 2024 is a joint initiative of the Indian Potash Limited (IPL) and the National Productivity Council (NPC) under the Ministry of Commerce and Industry, Government of India for Class 12 passed, final-year graduation students, graduates, and diploma holders.

Eligibility: Open for Indian nationals aged between 18-45 years. Applicants must be Class 12 passed, final-year graduation students, graduates, or diploma holders with a a valid Aadhaar card.

Prizes & Rewards: A monthly stipend of 6,000 and a certificate of completion

Last Date to Apply: 01-10-2024

Application mode: Online Only

Short Url: www.b4s.in/aj/ICRA1



NextGen Edu Scholarship

Description: Buddy4Study in collaboration with EY Global Delivery Services is inviting applications through NextGen Edu Scholarship 2024-25 - a social impact initiative. Class 11 students enrolled in private or government schools across India are eligible to receive financial support for their studies.

Eligibility: Students studying in Class 11 at any private/government school across India are eligible to apply. Applicants must have secured a minimum of 60% in their Class 10. They must have an annual family income up to INR 3 lakh from all sources.

Prizes & Rewards: Scholarship of INR 15,000

Last Date to Apply: 26-06-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/EYGDS1

UK-India TOEFL Scholarship

Description: UK-India TOEFL Scholarship 2024 is a program that supports Indian students pursuing full-time UG/PG studies in the UK. This opportunity is offered by the Educational Testing Service (ETS), in collaboration with the National Indian Students and Alumni Union (NISAU).

Eligibility: Open to Indian citizens applying to undergraduate or postgraduate courses at UK universities. Applicants must have taken the TOEFL iBT test between April 1 and July 15, 2024, with a minimum score of 75.

Prizes & Rewards: A one-time scholarship of 2,50,000 each for 10 students

Last Date to Apply: 15-07-2024

Application mode: Online Only

Short Url: www.b4s.in/aj/TOEF1

buddy4study.com

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/Wn7hfeQలో చదవండి.



కేన్స్‌లో కన్నప్ప సందడి

విష్ణు మంచు టైటిల్ పాత్ర పోషిస్తున్న 'కన్నప్ప' చిత్రం షూటింగ్ దాదాపుగా పూర్తి కావచ్చింది. దాంతో ప్రమోషన్ వర్క్‌కు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు వెళ్లిన కన్నప్ప టీమ్ అక్కడ సందడి చేసింది. నిర్మాత మోహన్‌బాబు, విష్ణు, ప్రభుదేవా ఈ ఫెస్టివల్‌కు హాజరయ్యారు. అక్కడ 'కన్నప్ప' టీజర్‌ను అందరికీ ప్రదర్శించారు. ఈ టీజర్ చూసి అక్కడి ప్రేక్షకులు ముగ్ధులయ్యారని విష్ణు తెలిపారు. ఇంటర్నేషనల్ డిస్ట్రిబ్యూటర్స్ కేన్స్ ఫెస్టివల్‌కు వచ్చిన ఇండియన్స్ టీజర్ బాగుందని అభినందించారు. ఆ రెస్పాన్స్ చూసిన తర్వాత నాకు కలిగిన ఆనందం అంతా ఇంతా కాదు.' అని ఆయన తెలిపారు. జూన్ 13న ఇండియా వైడ్‌గా 'కన్నప్ప' టీజర్ విడుదల చేస్తారు. దానికంటే ముందు ఈ నెల 30న తెలుగులో కన్నప్ప టీజర్‌ను రిలీజ్ చేస్తామని విష్ణు వెల్లడించారు. 'మా కన్నప్పను సోషల్ మీడియాలో మొదటి నుంచి ప్రోత్సహిస్తున్న కొంతమంది సెలెక్టెడ్ ఆడియన్స్‌కు ఈ టీజర్ చూపిస్తాం' అని అన్నారు. ముఖేశ్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మోహన్‌బాబు నిర్మిస్తున్నారు.


కొత్త తేదీన హరోం హర



సుధీర్‌బాబు కథానాయకుడిగా నటించిన చిత్రం 'హరోం హర'. మరోసారి ఈ చిత్రం విడుదల వాయిదా పడింది. ముందు ప్రకటించిన విధంగా ఈ నెలాఖరున ఈ చిత్రం విడుదలవ్వాలి. అయితే మంగళవారం చిత్రబృందం కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించింది. జూన్ 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో వెనుక అగ్ని జ్వాలలు చెలరేగుతుండగా, భుజంపై తుపాకీతో నడిచొస్తున్న సుధీర్‌బాబు లుక్ శక్తిమంతంగా ఉంది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు జ్ఞానసాగర్ ద్వారక దర్శకుడు. మాళవిక శర్మ కథానాయిక. సునీల్ కీలక పాత్ర పోషించారు. సుమంత్ జి. నాయుడు నిర్మాత. సంగీతం: చైతన్ భరద్వాజ్. సినిమాటోగ్రఫీ: అరవింద్ విశ్వనాథన్.

ఖురేషి అబ్రమ్.. అదిరే లుక్!

మలయాళ అగ్రనటుడు మోహన్‌లాల్ నటించిన సూపర్ హిట్ ఫిల్మ్ 'లూసిఫర్'కు సీక్వెల్ వస్తోంది. 'ఎల్ 2 ఎంపురాన్' పేరుతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో మోహన్‌లాల్ ఖురేషి అబ్రమ్ పాత్రను పోషిస్తున్నారు. స్టీఫెన్ నడుంపల్లి ఖురేషి అబ్రమ్‌గా ఎలా మారాడనే విషయాన్ని సీక్వెల్‌లో చూపించబోతున్నారు. మోహన్‌లాల్ పుట్టినరోజు సందర్భంగా ఆ పాత్ర లుక్ విడుదల చేశారు. స్టయిలిష్‌గా నడుచుకుంటూ వస్తున్న మోహన్‌లాల్ లుక్ అదిరిపోయిందని అంటున్నారు. నటుడు, ఈ చిత్ర దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమార్ 'హ్యాపీ బర్త్ డే లాలెట్టా' అంటూ సోషల్ మీడియా వేదికగా మోహన్‌లాల్‌కు



అభినందనలు తెలిపారు. మరో విషయం ఏమిటంటే లైకా ప్రొడక్షన్స్ సంస్థ 'ఎల్ 2 ఎంపురాన్' చిత్రంతో మలయాళ చిత్రపరిశ్రమలోకి అడుగుపెడుతోంది. లడఖ్, చెన్నై, కొట్టాయం, అమెరికా, లండన్ ప్రాంతాల్లో 'ఎల్ 2 ఎంపురాన్' చిత్రం షూటింగ్ జరిగింది. ప్రస్తుతం తిరువనంతపురంలో చిత్రీకరణ జరుగుతోంది. ఆ తర్వాత గుజరాత్, దుబాయ్‌లో కూడా షూటింగ్ చేయాలని దర్శకనిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో వచ్చే ఏడాది భారీ లెవల్‌లో ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాతలు సుభాస్కరన్, ఆంటోనీ పెరుంబవూర్ చెప్పారు.

పారితోషికం రూ.250 కోట్లా?



బాలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగి, పెళ్లి చేసుకుని అమెరికాలో సెటిల్ అయిన ప్రియాంక నటనకు గుడ్‌బై చెప్పకుండా హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌లు చేస్తూ బిజీగానే ఉన్నారు. అమెజాన్ ప్రైమ్ కోసం ఆమె గత ఏడాది 'సెటడెల్' సిరీస్‌లో నటించారు. దీనికి ఇండియన్ వెర్షన్‌లో ప్రియాంక పాత్రను సమంత చేశారు. 'సిటాడెల్'లో నటించినందుకు ప్రియాంక తీసుకున్న పారితోషికం ఎంతో తెలుసా? దాదాపు రూ. 250 కోట్లు. బాపురే.. అనుకోకండి. ఇది నిజమే. ఇటీవల వచ్చిన సంజయ్ లీలా భన్సాలి 'హీరామండీ' కోసం నెట్‌ఫ్లిక్స్ చెల్లించిన మొత్తం కంటే ప్రియాంక తీసుకున్న పారితోషికమే ఎక్కువట. అంటే ఇప్పుడు ఓటీటీలో హయ్యెస్ట్ పెయిడ్ ఆర్టిస్ట్ ప్రియాంక నే అన్నమాట. ఆమె పనే బాగుంది కదూ!

డర్టీఫెలోకు ఛాయిస్ లేదు



శాంతి చంద్ర, దీపిక సింగ్, సిమ్రిత్, నికిష రంగ్‌వాలా హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'డర్టీ ఫెలో'. అడారి మూర్తి సాయి దర్శకత్వంలో జి. శాంతిబాబు నిర్మించారు. ఈ నెల 24న విడుదలవుతోన్న సందర్భంగా సోమవారం చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సంపూర్ణేశ్‌బాబు మాట్లాడుతూ 'ఈ సినిమాకు 'డర్టీఫెలో' అనే టైటిల్ ఎందుకు పెట్టారు అని శాంతిచంద్రను అడిగాను. 'ఈ కథకు ఆ టైటిల్ తప్ప మరో ఛాయిస్ లేదని ఆయన చెప్పారు. మంచి కథతో వస్తున్న చిత్రమిది' అన్నారు. శాంతి చంద్ర మాట్లాడుతూ 'ఎప్పటికైనా హీరో కావాలనుకున్నాను. అది 'మంత్ర' చిత్రంతో నెరవేరింది. ఆ తర్వాత బిజినెస్ పనులతో గ్యాప్ వచ్చింది. మళ్లీ 'డర్టీఫెలో' కథ నచ్చడంతో నిర్మాణ బాధ్యతలు తీసుకున్నాను. ఎమోషన్, యాక్షన్, రొమాన్స్, ఫ్యామిలీ డ్రామా లాంటి అన్ని హంగులు ఉన్న చిత్రమిది' అన్నారు. అడారి మూర్తి సాయి మాట్లాడుతూ 'సినిమాను థియేటర్‌లోనే చూడండి. చిన్న సినిమాలను బతికించండి. చిత్రబృందం అంతా ఒకే కుటుంబంలా కలసి పనిచేశాం. కథా బలమున్న చిత్రమిది' అన్నారు.



జూన్‌లో 'ఓ.సి' వినోదం

హరీశ్ బొంపెల్లి, మాన్య సలాడి జంటగా తెరకెక్కిన చిత్రం 'ఓ.సి'. ఈ యూత్‌ఫుల్ ఎంటర్టైనర్‌కు హరీశ్‌బొంపెల్లి దర్శకుడు. బీవీఎస్ నిర్మాత. ఈ చిత్రం విడుదల తేదీ ఖరారైంది. జూన్ 7న 'ఓసి' చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు యూనిట్ మంగళవారం ప్రకటించింది. ఈ సందర్భంగా హీరో మాట్లాడుతూ 'ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా పరిశ్రమకు వచ్చిన కొందరు యువకుల జీవితాలు ఎలాంటి మలుపు తిరిగాయనే అంశం చుట్టూ అల్లుకున్న కథ ఆసక్తి కరంగా ఉంటుంది. నిర్మాణంలో ఎక్కడా రాజీ పడలేదు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కించాం. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఈ చిత్రంలో ఉన్నాయి' అని దర్శకుడు చెప్పారు. ఈ సినిమాకు 'ఓ.సి' అనే టైటిల్ పెట్టడానికి ఉన్న కారణం సినిమా చూస్తే తెలుస్తుంది' అని నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి వంశీ ఎస్., అక్షర్ బ్యాండ్ సంగీతం అందించారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/y8pE852 లో చదవండి.

వ్యవసాయంపై ఆశలు

- వచ్చే ప్రభుత్వ నిర్ణయం కోసం రైతుల నిరీక్షణ
- రాయితీలు పెంచాలని విన్నపం
- ఉపాధి హామీని వ్యవసాయంతో అనుసంధానం చేయాలని డిమాండ్
- సబ్సిడీపై సాగు యంత్రాల కోసం ఎదురుచూపు

ఈసారి ఏ ప్రభుత్వం వచ్చినా వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని రైతాంగం కోరుతోంది. గడచిన ఐదేళ్లలో ఈ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. ఈ నష్టాన్ని భర్తీ చేయాలని విన్నవించుకుంటోంది. ఐదేళ్లలో రాయితీ పథకాల అడ్రస్సే గల్లంతైంది. సబ్సిడీపై సాగు యంత్రాలను అందజేసే విధానాన్ని ప్రభుత్వం విస్మరించింది. పంటలకు గిట్టుబాటు ధర చెల్లించలేదు. చిరుధాన్యాలకు ప్రోత్సాహం లేదు. విత్తనాలు, ఎరువుల పంపిణీ అంతంతే. రైతు భరోసా పేరుతో ఏడాదికి రూ.7,500 అందించి రైతుకు ఎంతో చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంది.

(విజయనగరం- ఆంధ్రజ్యోతి)

జిల్లాలో వ్యవసాయ రంగం కీలకం. లక్షలాది ఎకరాలు సాగులో ఉన్నాయి. రైతు బాగుంటే మిగతా అన్ని రంగాలూ బాగుంటాయి. గత ఐదేళ్లలో వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురైంది. వైసీపీ ప్రభుత్వం సాగును ఉద్ధరించే చర్యలు తీసుకోలేదు. వారికి ఉపకరించే పథకాలను ఆపేసింది. కొంతకాలంగా వ్యవసాయానికి కూలీల కొరత ఏర్పడింది. ఈ పరిస్థితిలో కూలీలు లభ్యం కాక సాగు యంత్రాలు అందుబాటులో లేక రైతులు నష్టానికి గురవుతున్నారు. పల్లెల్లో చాలా వరకు ఉపాధి కూలి పనులకు వెళ్లిపోతున్నారు. అయితే ఉపాధి పనులన్నీ ఏటా ఒకే చోట జరుగుతున్నాయి. తవ్విన చెరువులోనే మళ్లీ మళ్లీ తవ్వకాలు చేపడుతున్నారు. అలా కాకుండా ఉపాధి హామీని వ్యవసాయంతో అనుసంధానం చేస్తే చాలా ఉపయోగం ఉంటుందనేది రైతుల మాట. భూముల చదును, మొక్కలు నాటడం.. గోతులు తవ్వడం..మొక్కలకు నీరు అందించడం.. కంచె కట్టడం.. ఇలా అనేక వ్యవసాయ పనులుంటాయి. ఇవన్నీ కూలీలు చేస్తే రైతులకూ చాలా మేలు.



ఎకరం నీటితో 10ఎకరాలకు..

ఎకరానికి తడి అందించే నీటితో 10ఎకరాలకు మించి సేద్యం చేయగలిగే అవకాశం బిందు, తుంపర సేదంతోనే సాధ్యం. గడిచిన ఐదేళ్ల కాలంలో రైతులకు సూక్ష్మ వ్యవసాయ పనిముట్లు బిందు సేద్యం, తుంపర సేద్యాన్ని వైసీపీ ప్రభుత్వం దూరం చేసింది. 10శాతం రైతు చెల్లిస్తే 90శాతం రాయితీతో అమలయ్యే ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. రైతులు పూర్తి స్థాయిలో పెట్టుబడులు పెట్టి సేద్యం చేయాల్సిన పరిస్థితిని వైసీపీ ప్రభుత్వం తెచ్చింది.

బోరుబావులేవీ?

సాగునీటి ప్రాజెక్టులు.. కాల్వలు అందుబాటులో లేని ప్రాంతాల్లో ఏటా కటకటే. సాగునీటి వనరులు అందుబాటులో లేని రైతులకు బోరు బావుల డ్రిల్లింగ్‌ను రాయితీపై అందించాలి. ఈ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రైతులను ఊరించి వైఎస్ఆర్ జలకళగా పేరుమార్చి అమలు విస్మరించింది. బోర్లు కోసం 1075 మంది రైతుల నుంచి దరఖాస్తులు రాగా 373బోర్లు మాత్రమే డ్రిల్లింగ్ చేశారు. 40 చోట్లే వ్యవసాయ పంపుసెట్లు బిగించారు. వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని ఎంతగా నిర్వీర్యం చేసిందో అర్థం చేసుకోవచ్చు.

యాంత్రీ'కరుణ' లేకపోయె

ఉపాధి హామీ వచ్చిన తరువాత కూలీల కొరత ఏర్పడింది. ఈ సమస్యను తీర్చాలంటే వ్యవసాయ యాంత్రీకరణ ఒక్కటే మార్గం. గత ప్రభుత్వాలు స్ప్రేయర్ల నుంచి ట్రాక్టర్ల వరకు వ్యక్తిగత రాయితీలు కల్పించి అందించేవి. వైసీపీ ప్రభుత్వం ఈ పథకానికి మంగళం పాడేసింది. దీంతో రైతులు పూర్తిస్థాయి మొత్తాన్ని చెల్లించి స్ప్రేయర్లు, కిరోసిన్ ఇంజిన్లు, రొటావేటర్లు, వరి చేను నూర్పిడి యంత్రాలు, ట్రాక్టర్లు కొనుక్కుంటున్నారు. వీటిని అద్దెకు అందించే వారు భారీగా రైతుల నుంచి గుంజేస్తున్నారు. ఈ పరిస్థితి లేకుండా ఉండాలంటే సాగు యంత్రాలను రాయితీపై అందుబాటులోకి తేవాలి. వచ్చే ప్రభుత్వం ఆ వైపుగా దృష్టిసారించాలని అన్నదాతలు కోరుతున్నారు.





ఉద్యోగులకు డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వాలి

కలెక్టరేట్, మే 21: ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగులకు డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు కోరారు. మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అన్ని నియోజకవర్గాల రిసీవింగ్ సెంటర్లు విజయనగరంలో పెట్టడం వల్ల చాలా ఇబ్బంది పడ్డామని, ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు, ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి డి.శ్యామ్, ఆపస్ రాష్ట్ర కార్యదర్శి రామునాయుడు తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

శృంగవరపుకోట రూరల్: ధర్మవరం గ్రామంలో లోతేటి కృష్ణ కుమారుల ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. తమ తల్లి లోతేటి లక్ష్మి జ్ఞాపకార్థం దీనిని ఏర్పాటు చేశామని వైద్యులు లోతేటి శివకుమార్, విజయ్‌భాస్కర్ తెలిపారు. వీరిని స్థానికులు అభినందించారు.

ఘనంగా పాదాలమ్మ పండుగ

విజయనగరం రూరల్: విజయనగరంలోని ఫూల్‌బాగ్‌లో ఉన్న పాదాలమ్మ పండుగ మంగళవారం వైభవంగా జరిగింది. సోమవారం తొలేళ్ల ఉత్సవాన్ని నిర్వహించారు. ఎన్నికల కౌంటింగ్ వరకూ 144 సెక్షన్ అమలులో ఉన్నందున తొలేళ్ల ఉత్సవాన్ని నిబంధనలను అనుసరించి నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం నేల వేషాలు, పులి వేషాలు సందడి చేశాయి. టీడీపీ నేత అదితి గజపతిరాజు పాదాలమ్మకు ఉదయం పూజలు చేశారు. ఫూల్‌బాగ్ కాలనీ, కొత్తపేట, బాబామెట్ట, లక్ష్మీగణపతి కాలనీ, నందిగుడ్డి, సాయినగర్, సిద్ధివినాయక నగర్, ఫోర్టుబిట్, దాసన్నపేట తదితర ప్రాంతాల భక్తులు పాదాలమ్మను దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

సీపీఆర్ విధానంపై అవగాహన

దాసన్నపేట: నగరంలోని సీఎమ్ఆర్ శిక్షణ కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం జీఎమ్ఆర్ శిక్షణ కేంద్రం మేనేజర్ జి.రమణ మాట్లాడుతూ అత్యవసరంగా చేసే చికిత్స వల్ల రోగి ప్రాణాన్ని కాపాడవచ్చన్నారు. గుండె ఆగినపుడు, కరెంటు షాక్, పాము కాటు, భయం లాంటి కారణాలు కూడా కార్డియాక్ అరెస్టుకు దారి తీస్తాయన్నారు. అటువంటపుడు ప్రాథమిక చికిత్స వల్ల వ్యక్తి ప్రాణాలను కాపడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధి గౌరీశంకర్, సత్యం, జీఎంఆర్ ప్రతినిధులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీకి అనారోగ్యం

సాలూరు రూరల్ (బొబ్బిలి): రాష్ట్రంలో పేదలకు ఆరోగ్యం అందించే ఆరోగ్యశ్రీకి అనారోగ్యం చేసిందని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మువ్వల శ్రీనివాసరావు అన్నారు. ఆయన బొబ్బిలిలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.1300 కోట్లు పైగా ప్రభుత్వం బకాయిలు ఉందన్నారు. వీటిని చెల్లించకపోవడంతో వారు సేవలందించమని చెబుతున్నారని చెప్పారు. ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించకుండా పేదల ఆరోగ్యంలో ప్రభుత్వం ఆటలాడుతోందని ఆరోపించారు. పేదల పేరు చెప్పి లక్షల కోట్లు పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రశాంతంగా ఏపీఈఏపీ సెట్

రాజాం రూరల్: గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఏపీఈఏపీ పరీక్షల్లో భాగంగా స్థానిక జీఎంఆర్ఐటీలో మంగళవారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. ఉదయం జరిగిన పరీక్షలకు 296 మందికి గాను 278 మంది, రెండోపూట నిర్వహించిన పరీక్షలకు 297 మందికి గాను 293 మంది హాజరయ్యారని తెలిపారు.

మస్తర్లలో తేడాలను ఉపేక్షించేది లేదు

రేగిడి: ఉపాధి వేతనదారుల మస్తర్లు సక్రమంగా నిర్వహించాలని, తేడాలను సహించేది లేదని ఏపీవో ఎస్.హరినాథ్ సిబ్బందిని హెచ్చరించారు. వావి లవలసలో చాకలివానిబంద చెరువుకు జరుగు తున్న ఉపాధి పనిని ఏపీవో మంగళవారం పరిశీలించారు. వేతనదారుల హాజరు 265 మందిని గమనించిన ఆ యన మస్తర్ రోల్ నిర్వహణపై ఆరా తీశారు. ఆయన వెంట ఎఫ్ఏ భవాని తదితరులు ఉన్నారు.

రాజీవ్‌గాంధీ వర్ధంతి

కొత్తవలస: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తవలసలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.సన్యాసిపాత్రుడు ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడానికి రాజీవ్ గాంధీ చేసిన కృషే కారణమని తెలిపారు.

ఊరెళితే సమచారం ఇవ్వండి

బాడంగి: ఎవరైనా సొంత గ్రామాలను విడిచిపెట్టి దూర ప్రాంతాలకు వెళ్లినట్లయితే పోలీసు స్టేషన్‌కు తప్పనిసరిగా సమాచారం అందించాలని ఎస్ఐ ఆర్.జయంతి సూచించారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా చాలా మంది బయట నిద్రపోతుంటారని, ఇదే అదునుగా దొంగలు పెరటి ద్వారం ద్వారా ప్రవేశిస్తుంటారని చెప్పారు.

'జిందాల్'పై చర్చలు 29కి వాయిదా

కొత్తవలస, మే 21: అప్పన్నపాలెం పంచాయతీ జిందాల్ నగర్‌లోనున్న జేఎస్ఎల్ కర్మాగారం లాకౌట్‌కు సంబంధించి విజయనగరం డిప్యూటీ లేబర్ కమిషనర్ సమక్షంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన చర్చలు ఈ నెల 29వ తేదీకి వాయిదా పడ్డాయి. ఈ సమావేశానికి కర్మాగారంలోని మూడు కార్మిక సంఘాల నాయకులు, యాజమాన్యం తరపున స్థానిక ప్రతినిధులు హాజరయ్యారు. వైఎస్ఆర్ కార్మిక సంఘం తరపున అధ్యక్షుడు నెక్కల నాయుడుబాబు, టీఎన్‌టీయూసీ తరపున పిల్లా అప్పలరాజు, సీఐటీయూ తరపున పి.సురేష్‌లు హాజరయ్యారు. యాజమాన్యం ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కర్మాగారాన్ని మూసివేసినందున మళ్లీ తెరిచే వరకు కార్మికులకు పూర్తి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, రెగ్యులర్ అనే వివక్ష లేకుండా న్యాయం చేయాలన్నారు. స్థానిక యాజమాన్య ప్రతినిధులు గోపాలకృష్ణ, వి.సన్యాసినాయుడు, కాంట్రాక్టర్ల తరపున పి.వెంకటేష్, బి.రామచంద్రరావు హాజరయ్యారు. యాజమాన్య ప్రతినిధి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఏ పరిస్థితులలో మూసేయవలసి వచ్చిందో నోటీసు బోర్డులో స్పష్టంగా తెలియజేశామన్నారు. 57 మంది రెగ్యులర్ కార్మికులకు ఈ నెల 31 వరకు పూర్తి వేతనం చెల్లిస్తామని తెలిపారు. జూన్ 1వ తేదీ నుంచి లే ఆఫ్ ఇస్తామని ప్రకటించారు. 32 మందిని ఒడిశాలోని జాజ్‌పూర్ ప్లాంట్‌కు పంపించి పని కల్పిస్తామన్నారు. జాజ్‌పూర్ యూనిట్‌కు వెళ్లాలంటే ఎంత వేతనం చెల్లిస్తారో చెప్పాలని... భోజన, వసతి సదుపాయం కల్పించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఎవరైనా కార్మికులు వెళ్లలేమంటే వారికి శాశ్వత పరిష్కారం చూపించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. కార్మికుల షరతులను ఢిల్లీలో ఉన్న యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటామని సంస్థ ప్రతినిధులు డీసీఎల్‌కు తెలిపారు. దీంతో చర్చలను ఈనెల 29వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు డీసీఎల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. డీసీఎల్ వద్ద చర్చలు జరుగుతున్నప్పటికీ కార్మికులు కర్మాగారం ఎదుట నిరసన దీక్షలను కొనసాగించారు.



కర్మాగారం వద్ద నిరసన దీక్షలు చేస్తున్న కార్మికులు

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి



ధర్మవరం సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ గోవిందరావు

శృంగవరపుకోట రూరల్: గ్రామాల్లో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు స్థానికులు చేస్తున్న కృషి ఎంతో ఉందని డీఎస్పీ గోవిందరావు చెప్పారు. మంగళవారం రాత్రి ధర్మవరం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఇంకా ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు. సీఐ మురళీరావు, ఎస్ఐ గంగరాజు పాల్గొన్నారు.

ఘనంగా ఐశ్వర్య లక్ష్మీనరసింహ కల్యాణం

జామి: కుమరాం కల్యాణ్ నగర్‌లో ఉన్న శ్రీలక్ష్మీ ఐశ్వర్య నరసింహ స్వామి వారి కల్యాణం మంగళవారం కన్నులపండువగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.



కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

పైడిమాంబకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకారంలో అమ్మవారు, దర్శించుకుంటున్న భక్తులు

విజయనగరం రూరల్: దేవర ఉత్సవంలో భాగంగా రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న వనంగుడి నుంచి మూడు లాంతర్ల వద్ద ఉన్న చదురుగుడికి వచ్చిన పైడిమాంబకు భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. సుప్రభాత సేవ అనంతరం ఉదయం 6.30 గంటల నుంచి భక్తులకు దర్శనాన్ని కల్పించారు. ఏటా వైశాఖ మాసంలో దేవర ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఉత్సవంలో భాగంగా నగరంలోని వివిధ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో ముర్రాటలు సమర్పించడంతో పాటు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు, షామియానాలు ఏర్పాటు చేశారు. ఉచితంగా మజ్జిగ, మంచినీరు కూడా అందించారు. ఆలయ ఈవో డి.ప్రసాదరావు, సూపరెంటెండెంట్ ఏడుకొండలు, ఆలయ తలయారి రామవరపు చినపైడిరాజు, పూజారి బంటుపల్లి వెంకటరావు, అర్చకులు, దేవదాయ శాఖ సిబ్బంది పైడిమాంబను దర్శించుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్, వన్‌టౌన్ పోలీసులు ఆలయం వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఇసుక రీచ్ పరిశీలన

సాలూరు రూరల్ (బొబ్బిలి): ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న సమాచారం నేపథ్యంలో మంగళవారం ఎస్ఈబీ ఎస్.ఐ తిరుపతిరావు అలజంగిలో వేగావతి ఇసుక రీచ్‌ను పరిశీలించారు. ఇసుక అక్రమ తవ్వకాలు జరిపితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇసుక తవ్వితే తమకు సమాచారమివ్వాలని గ్రామస్థులను కోరారు. ఆయనతో వీఆర్వో తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

రాజాం: ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తామని కళాశాల అధ్యాపకులు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. మెరుగైన విద్య, ప్రభుత్వ పథకాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన, వసతులు అన్నీ ఉన్న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరుతూ మూడు బృందాలుగా విడిపోయిన అధ్యాపకులు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో అధ్యాపకులు బూరాడ, డోలపేట, బొద్దాం, పెనుబాక, గారాజు చీపురుపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. సైన్స్, కామర్స్, హెచ్ఈసీ, గ్రూప్‌లపై అధ్యాపకులు వివరిస్తున్నారు. ● **రామభద్రపురం:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను హైస్కూల్ ప్లస్‌గా అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించడంతో ఈ ఏడాది నుంచి ఇక్కడ ఇంటర్ తరగతులు నిర్వహించనున్నారు. దీని కోసం కాలేజీలో విద్యార్థులను చేర్పించేందుకు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఇటీవల పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం ప్రచారం ముమ్మరం చేశారు. ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, ఉపాధ్యాయులు రెడ్డి ప్రభాకరరావు, మురళీధరరావు, శశిభూషణరావు ఎస్. చింతలవలస గ్రామానికి వెళ్లి విద్యార్థుల వివరాలు నమోదు చేశారు. ● **శృంగవరపు కోట రూరల్:** ఈ ఏడాది పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినులను ధర్మవరం బాలికల కళాశాలలో చేర్పించాలని మండల విద్యాశాఖాధికారులు నర్సింగరావు, పాదం గణపతిలక్ష్మి తల్లిదండ్రులను కోరారు. పోతనాపల్లి, సీతంపేట గ్రామాల్లో పది పాసైన విద్యార్థినుల ఇళ్లకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ కళాశాల ద్వారా ప్రభుత్వం అందించే సదుపాయాలు వివరించారు.



గారాజు చీపురుపల్లిలో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

చెరువు గట్టుపై రోడ్డు

- అనుమతులు లేకుండా నిర్మాణం
- సర్వే చేయించి..

నిలుపుదల చేసిన అధికారులు



గట్టును చదును చేస్తున్న దృశ్యం



రోడ్డుపై క్రషర్ బుగ్గి, మెటల్ వేసిన దృశ్యం

వేపాడ: మండలంలోని క్రషర్ యజమానులు కబ్జాలకు కాదేదీ అనర్హం అన్నట్టు వ్యవహరిస్తున్నారు. కొండపోరంబోకు భూములు, బంజరు, వాగులు, గెడ్డ స్థలాలను కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు, గ్రామస్థాయిలో అధికార పార్టీ నేతల అండదండలతోనే ఇది జరుగుతున్నట్టు ఆరోపణలు వస్తున్నా పట్టించుకునే నాథుడే లేరు. వావిలపాడులో గల ఓ క్రషర్ యజమాని అనుమతులు లేకుండా చెరువు గట్టుపై నుంచి తన క్రషర్‌కు రహదారి నిర్మాణం చేపట్టడమే ఇందుకు నిదర్శనం. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

వావిలపాడు రెవెన్యూలోని సర్వే నెంబరు 96లో గల కుబిరెడ్డివాని చెరువు గట్టుపై మూడు రోజులుగా పొక్లెయినర్లతో 30 అడుగుల రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. సిర్ల రామిరెడ్డి రాతి క్రషర్‌కు వెళ్లేందుకు దీన్ని నిర్మిస్తున్నట్టు సమాచారం. ఒక్క రైతుకు కూడా సమాచారం ఇవ్వకుండా క్రషర్ యజమాని దౌర్జన్యంగా రోడ్డు నిర్మాణం చేపట్టడంపై ఆక్షేపణలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ అనుమతుల మేరకు క్రషర్‌కు వెళ్లేందుకు రోడ్డు నిర్మించుకుంటున్నామని ప్రకటించడం గమనార్హం. సర్పంచ్ ఆదేశాలతో చెట్లను తొలగించి.. రోడ్డు నిర్మించడం ఏంటని రైతులు జగదంబగోరి నాయుడు(గండి వెంకటరామయ్య), బీల సత్తిబాబు తదితరులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు పనులు చేస్తున్న ప్రొక్లెయిన్‌లను అడ్డుకొని, రెవెన్యూ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించామని రైతులు తెలిపారు. అదే క్రషర్ యజమాని సబ్బవరపు బందను ఆక్రమించుకుని పనులు చేపడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయాన్ని క్రషర్ యజమానిని అడగ్గా సర్పంచ్ అనుమతులతోనే చెరువు గట్టుపై రోడ్డు నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ విషయాన్ని తహసీల్దార్ కె.సత్యం దృష్టికి తీసుకువెళ్లగా గ్రామస్థుల నుంచి సమాచారం వచ్చిందని, వీఆర్‌వో బాల భాస్కర్‌ను పంపించి రోడ్డు నిర్మాణం నిలుపుదల చేయాలని ఆదేశించామని తెలిపారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి జిల్లా అధికారులకు నివేదించడంతో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. దీంతో మంగళవారం అధికారులు వచ్చి సేర్వే చేసి రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయించారు.

చెరువులో మునిగి వృద్ధుడి మృతి

లక్కవరపుకోట, మే 21: చెరువులో దిగి ప్రమాదవశాత్తు వృద్ధుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసు హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ త్రిమూర్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగరాయపురం గ్రామానికి చెందిన కరెడ్ల వెంకటరమణ(60) మంగళవారం పశువులను మేతకు తీసుకెళ్లాడు. మేతకు వెళ్లిన పశువులు సమీపంలో ఉన్న రామప్ప చెరువులో దిగిపోవడంతో వాటిని ఒడ్డుకు తోలేందుకు వెంకటరమణ చెరువులో దిగాడు. ఈ క్రమంలోచెరువులో ఉన్న ఊబిలో కూరుకుపోయాడు. దీంతో మునిగిపోయి ఊపిరాడక మృతి చెందాడు. మృతుని కుమారుడు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ తెలిపారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టు మార్టెం నిమిత్తం శృంగవరపుకోట సీహెచ్‌సీకి తరలించినట్టు తెలిపారు.

గంజాయి సరఫరా.. యువకుల అరెస్టు

తెర్లాం: మండలంలో గంజాయి కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వివిధ గ్రామాలకు చెందిన యువకులు ఒడిశాలోని సుంకి, మారుమూల గ్రామాల్లోని కొండ ప్రాంతాల్లో గంజాయిని ప్యాకెట్ల రూపంలోకి మార్చి, వివిధ గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో గంజాయి సరఫరా చేస్తున్నారనే సమాచారం మేరకు సోమవారం తెర్లాం జంక్షన్‌లో సోదాలు చేస్తున్న పోలీసులకు ముగ్గురు యువకులు చిక్కారని ఎస్.ఐ.రమేష్ తెలిపారు. సీ.ఐ తిరుమలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

కిర్గిస్థాన్‌లో మళ్లీ అల్లర్లు

- అక్కడ చదువుతున్న జిల్లా విద్యార్థులు
- ఆందోళనలో తల్లిదండ్రులు

రాజాం రూరల్/ రేగిడి, మే 21: కిర్గిస్థాన్‌లో మళ్లీ అల్లర్లు చెలరేగాయి. ఇతర దేశాల విద్యార్థులే లక్ష్యంగా అల్లరిమూకలు దాడులు చేస్తున్నాయి. దీంతో అక్కడ చదువుతున్న తమ పిల్లలకు ఏం జరుగుతుందోనని జిల్లా విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. విజయనగరం జిల్లాకు చెందిన 12 మంది వైద్య విద్యార్థులు కిర్గిస్థాన్ దేశం డిస్కేక్ పట్టణంలోని కె.ఆర్.ఎస్. యూనివర్సిటీలో వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. ఈనెల 13న అక్కడ గొడవలు ప్రారంభమయ్యాయి. అయితే, పరిస్థితి సద్దుమణుగుతుందని, తామంతా క్షేమంగా ఉన్నామని, ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నాయి. అయితే, అక్కడ మళ్లీ గొడవలు చెలరేగడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. భారత కాలమానం ప్రకారం సోమవారం అర్ధరాత్రి దాటాక (తెల్లవారితే మంగళవారం) ముగ్గురు వ్యక్తులు గోడలు దూకి తమ హాస్టల్‌లోకి చొరబడే ప్రయత్నం చేశారని, ఏక్షణాన ఏం జరుగుతుందోనని ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని సోమవారం రాత్రంతా మెలకువగా ఉన్నామని జిల్లాకు చెందిన వైద్య విద్యార్థులు మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి ఫోన్‌లో చెప్పారు. కిర్గిస్థాన్‌లో నెలకొన్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో పలువురు విద్యార్థులు స్వదేశానికి బయలుదేరుతున్నారు.

బాధ్యతగా విధులు నిర్వహించాలి

రాజాం: బాధ్యతగా విధులు నిర్వహించి పెండింగ్ పనులు సకాలంలో పూర్తిచేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023-24 పెండిగ్ ఇంటి పన్నుల లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు తాగునీరు సరఫరా విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని చెత్త సంపద కేంద్రాలకు చెత్తను తరలించేలా చర్యలు చేపట్టాలని. కొన్ని గ్రామాల్లో చెత్తసంపద కేంద్రాలు నిరుపయోగంగా దర్శన మిస్తున్నాయని వాటిని వినియోగంలోకి తీసుకు రావాలన్నారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయాలు నిర్వహన విషయంలో ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు

శిశు సంరక్షణ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్లు వితరణ

దాసన్నపేట: నగరంలోని రైన్‌బో శిశు సంరక్షణ కేంద్రానికి బొత్స తిరుమలరావు సౌజన్య దంపతులు తమ తల్లి శాంతమ్మ జ్ఞాపకార్థం ఏడు సీలింగ్ ఫ్యాన్లను వితరణ చేశారు. మంగళవారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, కేసలి స్వచ్ఛందసేవా సంస్థ అధ్యక్షురాలు కేసలి కరుణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు వృద్ధులకు, బాలలకు ఇటువంటి సహాయం అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో శిశు గృహ మేనేజర్ త్రివేణి, హేమంత్, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీ నృసింహ స్వామి జయంతి

కొత్తవలస: శ్రీలక్ష్మీనృసింహ స్వామి జయంతి సందర్భంగా మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తవలస-కె.కోటపాడు రోడ్డులోనున్న శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు సుబ్రహ్మణ్య భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తీగెల అన్నాజీరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సుంకిలో ఏనుగుల గుంపు

● పంటలు ధ్వంసం.. రైతుల్లో ఆందోళన



సుంకిలో సంచరిస్తున్న ఏనుగులు

గరుగుబిల్లి: మండలంలోని సుంకి గ్రామంలో ఏనుగుల గుంపు ప్రత్యక్షమయ్యింది. గత కొద్ది రోజుల కిందట గిజబ, నందివానివలస, ఖడ్గవలస, సంతోషపురం గ్రామాల్లో సంచరించిన ఏనుగుల గుంపు సోమవారం రాత్రి సుంకిలో ప్రత్యక్షమయ్యింది. సుంకికి చెందిన చోళ్ల సత్యనారాయణకు చెందిన పామాయిల్, అరటి, చెరకు, సపోటా పంటలను అధికంగా ధ్వంసం చేశాయి. పంట చేతికి అందుతున్న సమయంలో ఏనుగుల గుంపు పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పామాయిల్ మొక్కలు, అలాగే చెరకు పంటలను ధ్వంసం చేశాయని సత్యనారాయణతో పాటు పలువురు రైతులు వాపోయారు. అలాగే సపోట చెట్లను పనికిరాని విధంగా చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్నాళ్లుగా ఏనుగుల గుంపుతో తీవ్ర నష్టం వాటిల్లుతున్నా అధికారుల్లో చలనం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు పంట నష్టం, మరోవైపు ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల కావడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పని విధంగా ఉన్నాయి. సంబంధిత అటవీశాఖ అధికారులు ఏనుగుల గుంపును తరలించే చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

ఉపాధి టీఏపై విచారణ

● లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు



విచారణ నిర్వహిస్తున్న డ్వామా ఏవో రామారావు

గరుగుబిల్లి: బిల్లుల చెల్లింపునకు ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ చింతాడ రుద్రకోటేశ్వరరావుపై అధికారులు మంగళవారం విచారణ చేపట్టారు. 2019-20, 2020-21 ఆర్థిక సంవత్సరాల్లో రావివలస పరిధిలో వర్మీ కంపోస్టు యూనిట్లు, ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రం నిర్మాణానికి రూ.10.47లక్షలు మంజూరయ్యాయి. ఈ పనులను అదే గ్రామానికి గుంట్రెడ్డి రామారావు అనే కాంట్రాక్టర్ పూర్తి చేశాడు. దీనికి సంబంధించి రూ.2.30లక్షల బిల్లును అధికారులు చెల్లించారు. మిగిలిన రూ.8.17 లక్షలు రావాల్సి ఉంది. ఈ బకాయిలపై రామారావు పలు దఫాలు ఉన్నతాధికారులకు నివేదించినా ఫలితం కానరాలేదు. బిల్లు చేసేందుకు టీఏ రుద్రకోటేశ్వరరావు కొంత మొత్తాన్ని డిమాండ్ చేసినట్లు రామారావు గతంలో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. ముందస్తుగా రూ.50వేలు తీసుకుని రెండో దఫా మరో రూ.50వేలు ఇవ్వాలని టీఏ డిమాండ్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు జిల్లా డ్వామా ప్రాజెక్టు అధికారి కె.రామచంద్రరావు ఆదేశాలతో మంగళవారం డ్వామా కార్యాలయ ఏవో రామారావు విచారణ చేపట్టారు. సాంకేతిక సహాయకుడు రుద్రకోటేశ్వరరావును ఫిర్యాదుదారుడు రామారావు సమక్షంలో విచారణ నిర్వహించారు. నివేదికను పీడీకు అందిస్తానని ఏవో చెప్పారు. ఆరోపణలు రుజువైతే చర్యలు తప్పవని తెలిపారు. ఈ విచారణ లో సీనియర్ సహాయకుడు ఎస్.శ్రీనివాసరావు, ఏపీఎం ఎం.గౌరీనాథ్, కంప్యూటర్ ఆపరేటర్ టి.తిరుపతిరావు ఉన్నారు.

కౌంటింగ్ నిర్వహణకు చర్యలు

● పార్వతీపురం ఐటీడీఏ పీవో విష్ణుచరణ్

గరుగుబిల్లి: ఓట్లు లెక్కింపునకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు ముమ్మరం చేయాలని పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారం ఉల్లిభద్ర పరిధిలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల ప్రాంతంలో కౌంటింగ్ నిర్వహణపై రెవెన్యూ సిబ్బందికి పలు ఆదేశాలను జారీ చేశారు. నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి జూన్ 4వ తేదీన లెక్కింపు జరగనుందని, లెక్కింపు సమయంలో అసౌకర్యం కలగకుండా ఉండేలా దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల నియమావళిని అనుసరించి నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూముల భద్రతపై సంబంధిత తహసీల్దార్లకు పర్యవేక్షణ బాధ్యత అప్పగించామని చెప్పారు. లోపాలకు తావులేకుండా సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు, ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలన్నారు. ఈ పరిశీలనలో పలువురు సిబ్బంది ఉన్నారు.

ఆడలి వ్యూపాయింట్ పనులు పూర్తి చేయాలి

● ఐటీడీఏ పీవో శుభంబన్సాల్



ఆడలి వ్యూపాయింట్ పనులను పరిశీలిస్తున్న పీవో శుభం బన్సాల్

సీతంపేట: ఐటీడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆడలి వ్యూపాయింట్ పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రాజెక్టు అధికారి శుభంబన్సాల్ ఆదేశించారు. ఆడలి వ్యూపాయింట్‌లో చేపడుతున్న పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. పర్యాటకులకు ఆకర్షించే విధంగా గ్రీన్‌గార్డెన్ తీర్చిదిద్దాలని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వ్యూపాయింట్లలో ఇంకేమైనా పెండింగ్ పనులు ఉంటే జూన్ నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైబుల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింహాచలం, ఐటీడీఏ ఉద్యానవనాల అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సాలూరు ఏజెన్సీలో వర్షం



మక్కువలో వర్షం కురుస్తున్న దృశ్యం

సాలూరు రూరల్: సాలూరు ఏజెన్సీలో మంగళవారం వర్షం కురిసింది. సాలూరు అర్బన్, రూరల్‌లో మామిడిపల్లి, కొత్తవలస, కూర్మరాజుపేట, మరిపిల్లి తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. మామిడిపల్లి తదితర గ్రామాల్లో రాత్రి 8 దాటిన విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. ● **మక్కువ:** మండలంలో మంగళవారం ఉరుములు, ఈదురు గాలులతో మోస్తరు వర్షం కురిసింది. ఉదయం ఎండ తీవ్రతతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలు సాయంత్రం కురిసిన వర్షంతో కాస్త సేదతీరారు.

సాగునీటి సంఘాలకు ఎన్నికలు ఎప్పుడో?

● నాలుగేళ్ల కిందట ముగిసిన పదవీ కాలం
● మరమ్మతులకు నోచుకోని కాలువలు
● ఖరీఫ్‌లో కష్టాలు తప్పవంటున్న రైతన్నలు



డోలపాలెం వద్ద మరమ్మతులకు నోచుకోని 13వంతుల కాలువ



కాళంరాజపేట గ్రామం వద్ద శిథిలావస్థలో ఎంఎస్ చానల్

గజపతినగరం: సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో.. నీటి వనరుల బాధ్యతలు చూసేవారే కరువయ్యారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలోనూ నీటి సంఘాలు ఉన్నాయి. కాలువల్లో పూడికతీత, గట్ల ఆధునికీకరణ, మరమ్మతులు, రక్షణ గోడల నిర్మాణం వంటి సమస్యలను రైతులు నీటి సంఘాల ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లేవారు. వారు వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి బాగు చేసేందుకు చర్యలు చేపట్టేవారు. కానీ నాలుగేళ్లుగా ప్రతినిధులు లేకపోవడంతో వాటి స్థాయిని బట్టి డీఈ, ఈఈ, ఏఈలు పర్యవేక్షించేవారు. నీటి పారుదల శాఖలో అధికారులు, సిబ్బంది పోస్టులు భర్తీ చేయకపోవడంతో ఇన్‌చార్జులతో పాటు సంఘాల పర్యవేక్షణ బాధ్యతలు పెనుభారంగా మారాయని అధికారులు వాపోతున్నారు. ఈ క్రమంలో సాగునీటి విడుదలపై పర్యవేక్షణ, నియంత్రణ మరుగున పడ్డాయి. 2017-18లో అప్పటి టి.డి.పి. ప్రభుత్వ హయాంలో సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించారు. ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా.. ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. గజపతినగరం, బొండపల్లి మండలాలకు సంబంధించి ఎం.ఎస్.చానల్, బీవీ చానల్, 13 వంతుల కాలువ, మెంటాడ చానల్, ఎస్‌ఏ చానల్ ద్వారా ఆయకట్టుదారులు సుమారు 30 వేల ఎకరాల వరకు పంటలను సాగు చేస్తున్నారు. 13 వంతుల కాలువ, ఎం.ఎస్.చానల్ గేట్లు మరమ్మతులకు గురైనా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఏటా సాగునీరు వృధాగా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉపాధి హామీలో కాలువ పూడికతీత పనులు చేపడుతున్నారు. కొన్ని చోట్ల రైతులే సొంతంగా కాల్వల పనులు చేపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

చర్యలు చేపట్టాలి

ఏటా ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కష్టాలు తప్పడం లేదు. నాలుగేళ్లయినా ప్రభుత్వం సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించక పోవడం శోచనీయం. ఈ ప్రాంత రైతులకు ప్రధానమైన పంట వరి. అందుకు తగ్గ చర్యలు అధికారులు తీసుకోవాలి. సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించి రైతులను ఆదుకోవాలి.

- రాకోటి రాములు, జిల్లా కార్యదర్శి, కౌలు రైతు సంఘం

ఏటా కష్టాలే

పాలకులు, అధికారులు రైతుల సమస్యలపై స్పందించడం లేదు. 13 వంతుల కాలువ మరమ్మతులకు గురై.. మూడేళ్లు కావస్తున్నా పట్టించుకోవడం లేదు. చంపావతి నది నుంచి నీరు 13 వంతుల కాలువకు మళ్లించి.. పొలాలకు సాగు నీరు అందించుకుంటున్నాం. కాలువలో పూడికలు తీయక... గేట్లు పని చేయకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

- జి.రాములప్పడు, పిడిశీల

హడావుడిగా ఇసుక రీచ్‌ల పరిశీలన



కొమరాడ: ఇసుక రీచ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, పీవో విష్ణుచరణ్

కొమరాడ: ఇసుక అక్రమ తవ్వకాల నిలిపివేతకు కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులతో కమిటీ ఏర్పాటుచేసి నియంత్రణ చర్యలు తీసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ విక్రాంత్‌పాటిల్, ఐటీడీఏ పీవో విష్ణుచరణ్‌తో పాటు పలువురు అధికారుల బృందం మంగళవారం మండలంలోని కేఆర్‌బీపురం గ్రామ సమీపంలో ఉన్న నాగావళి ఇసుక రీచ్‌ను పరిశీలించింది. ప్రస్తుతం ఇసుక తవ్వకాలు నిలిచిపోయినప్పటికీ ఎన్నికల కోడ్ ముందు వరకు జరిగిన ఇసుక తవ్వకాలు, ఇప్పుడు ఇసుక రీచ్‌లో ఉన్న నిల్వలపై భూగర్భ గనులశాఖ అధికారులను నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించినట్టు తెలిసింది. ఈ పరిశీలనలో మైనింగ్‌శాఖ, ఎస్ఈబీ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, డీపీఆర్‌వో, రెవెన్యూ, తదితర అధికారులు ఉన్నారు. ● **భామిని:** వంశధార నదీతీర ప్రాంతంలోని పాత ఇసుక రీచులను అధికారుల బృందం మంగళవారం హడావుడిగా పరిశీలించింది. తాలాడ గ్రామంలో పాలకొండ ఆర్డీవో వీవీ రమణ సందర్శించి ర్యాంప్ స్థితిగతులను పరిశీలించి, రీచ్ విషయం అడిగి తెలుసుకున్నారు. అలాగే నేరడి, బిల్లుమడ గ్రామాల్లో మైనింగ్, పంచాయతీరాజ్ అధికారులు పర్యటించారు. గతంలో తాలాడ, నేరడి, బిల్లుమడలో ఇసుక ర్యాంప్‌లను పరిశీలించి జియోట్యాగింగ్ చేశారు. ఈ సందర్శనలో తహసీల్దార్ శ్రీనివాసరావు, శ్రీకాకుళం మైనింగ్‌ఏడీ శ్రీనివాసరావు, డీఎల్‌పీవో రాంప్రసాద్‌తో పాటు సర్వేయర్ రజేష్, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు. ● **బలిజిపేట:** మండలంలోని అరపాడ, నారాయణపురం, వంతరాం ఇసుక రీచ్‌లను తహసీల్దార్ జీవీ జనార్ధన్, ఎస్ఐ వి.పాపారావు మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మండలంలో అనుమతిలేని ఇసుక రీచ్‌లను పరిశీలించామని చెప్పారు. అనుమతి లేని ఇసుక రీచ్‌లో ఇసుక తరలిస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఏమైనా నిర్మాణాల కోసం పంచాయతీ కార్యదర్శి, తహసీల్దార్ అనుమతి పొంది, అనుమతి ఉన్న రీచ్ నుంచి ఇసుకను తీసుకుని వెళ్లవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ● **సీతానగరం:** మండలంలోని బూర్జ, సీతానగరం ఇసుక రీచ్‌లను తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ రాజేష్ మంగళవారం తనిఖీ చేశారు. సువర్ణముఖి నదిలోకి వెళ్లి పరిశీలించారు, నదిలో ఇసుక లేకపోవడం చూసి ఆశ్చర్యపోయారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట ఆర్ఐ శ్రీనివాసరావు ఉన్నారు.



భామిని: తాలాడ ఇసుక ర్యాంప్‌ను పరిశీలిస్తున్న బృందం



బలిజిపేట: బలిజిపేట ఇసుక రీచ్‌లో..



సీతానగరం ఇసుక రీచ్‌లో..

ఇసుక అక్రమ తవ్వకాలు నివారించాలి

నెల్లిమర్ల: స్థానిక చంపావతి నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు నివారించాలని రైతు సంఘం నాయకుడు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన నెల్లిమర్లలో విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల రామతీర్థం జంక్షన్ సమీప చంపావతి నదిలో ఇసుక తవ్వకాలపై మైనింగ్ విజిలెన్స్ అధికారులు మొక్కుబడిగా తనిఖీలు చేశారని, అయితే జూట్ మిల్లుకు సమీపంలో జరుగుతున్న తవ్వకాలపై దృష్టి సారించకపోవడం విచారకరం అన్నారు. జూట్ మిల్లు ప్రాంతంలో వ్యవసాయ భూములు, తాగునీటి పథకాలు, బోర్లు ఉన్నాయని ఆయన తెలిపారు. వాటికి సమీపంలోనే అక్రమంగా ఇసుకను తవ్వి తరలిస్తున్నారని ఆరోపించారు. ఇసుక అక్రమ తవ్వకాల వల్ల తాగునీటి పథకాలు అడుగంటిపోయి తాగునీటి సమస్య ఉత్పన్నమవుతున్నదని ఆయన వివరించారు. ఈ విషయంపై అధికారులు దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

వెయిట్‌లిఫ్టర్‌కు ప్రోత్సాహకం

నెల్లిమర్ల: సెంచూరియన్ బీబీఏ విద్యార్థి, వెయిట్ లిఫ్టింగ్ విజేత బట్టు ఆదినారాయణకు ఆ విశ్వవిద్యాలయం ఎస్టేట్ ఆఫీసర్ ఎస్ఎస్ రావు నెలకు ఐదు వేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో తొలి రూ.5వేలను వీసీ ప్రశాంత్‌కుమార్ మహంతి సమక్షంలో ఆయన ఆదినారాయణకు అందజేశారు. ఆదినారాయణ ఇటీవల అరుణాచల్‌ప్రదేశ్ రాజధాని ఈటానగర్‌లో జరిగిన ఖేలో ఇండియా పోటీల్లో 81 కిలోల కేటగిరీలో పాల్గొని రజిత పతకం సాధించాడు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ఎస్ వర్మ, స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణ, కోచ్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

రక్తపోటుపై అప్రమత్తంగా ఉండాలి

నెల్లిమర్ల: స్థానిక మిమ్స్ వైద్య కళాశాల జనరల్ ఆసుపత్రిలో ప్రపంచ రక్తపోటు నివారణ మాసోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిమ్స్ వైద్య కళాశాల డీన్ లక్ష్మీకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్తపోటు పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో మిమ్స్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్లు బి.మల్లేశ్వరకుమార్, కృష్ణ చైతన్య ప్రసంగించారు.

ఘనంగా పైడితల్లి పండగ



అమ్మవారి ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు

గజపతినగరం: పురిటిపెంట గ్రామంలో పైడితల్లి అమ్మవారి పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు అమ్మవారి ఆలయం వద్ద బారులు తీరారు. అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పెద్దలు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

నాడు-నేడు పనులు వేగవంతం చేయండి

గరుగుబిల్లి: మండలంలో రెండో విడతతో ప్రభుత్వ పాఠశాలల్లో మంజూరైన నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని ఎంఈవో ఎస్.నాగ భూషణరావు సూచించారు. మరుపెంట పంచాయతీ గొల్లవానివలసలో పాఠశాల పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో 28 పాఠశాలల అభివృద్ధి పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయని చెప్పారు. రెండో విడతలో 34 పాఠశాలలకు అభివృద్ధి నిధులు మంజూరు కాగా, ఇందులో అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు జూన్ 1వ తేదీకి పూర్తి చేయాల్సి ఉందన్నారు. సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు పనుల నిర్వహణపై అలసత్వం వహించకుండా నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపాలు ఉన్నట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలలు పునఃప్రారంభం సమయానికి పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ పరిశీలనలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ బి.వరలక్ష్మి, తదితరులు ఉన్నారు.

కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

వీరఘట్టం: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డీజీఎస్‌వీ త్రినాథ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ, ఒకేషనల్ కోర్సులతో పాటు ఈటీవోఏఎస్, సీజీటీ కోర్సులు ఉన్నాయని, ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

ఉపాధి పనుల్లో నిబంధనలు పాటించాలి

● మరుపెంట పంచాయతీ కార్యదర్శి భార్గవ్‌నాయుడు

గరుగుబిల్లి: ఉపాధి హామీ పథకంలో నిబంధనలు పాటించ కుంటే చర్యలు తప్పవని మరుపెంట కార్యదర్శి ఎం.భార్గవ్‌నాయుడు హెచ్చరించారు. పంచాయతీ పరిధిలోని తులసిరామినాయుడు వలసలో మస్తర్లను ఆయన మంగళ వారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి నూతన నిబంధనలు విధిగా పాటించాలన్నారు. పనులకు హాజరైన వేతనదారులకు రెండు పూటలా హాజరు వేయాలని సూచించారు. హాజరు కాని వారికి మస్తర్లు వేస్తే చర్యలు తప్పవన్నారు. పనులు నిర్వహించే ప్రాంతాల్లో వేతనదారులకు అసౌకర్యం కలగకుండా దృష్టి సారించాలన్నారు. వేతనదారులకు ముందస్తు కొలతలు అందించి తదుపరి పనులు నిర్వహించాలని సూచించారు. సగటు వేతనం పొందేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ పరిశీలన లో క్షేత్ర సహాయకులు పోలినాయుడు, మేట్లు ఉన్నారు.

తడకే రక్షణ

● అసంపూర్తిగా మోనంగి పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణం
● నిలిచిన నిధులు.. ఆగిన పనులు
● సంవత్సరాలు గడుస్తున్నా స్పందించని అధికారులు



అసంపూర్తిగా ఉన్న తరగతి గది వద్ద తడకను అడ్డంగా ఉంచిన దృశ్యం

సాలూరు రూరల్: అదనపు తరగతి గది మంజూరై ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ నిర్మాణం పూర్తికాలేదు. ప్రహరీ నిర్మించారు కానీ గేటు ఏర్పాటు చేయలేదు. దీంతో ఓ తడకను అడ్డంగా పెట్టిఉంచారు. ఇదీ సాలూరు మండలం మోనంగి ప్రాథమిక పాఠశాల దుస్థితి. ఈ పాఠశాలకు 2012లో అదనపు తరగతి గది మంజూరయ్యింది. అప్పట్లో నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే ఆ నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాలేదు. నిర్మాణంలో శ్లాబ్ కూడా పూర్తి చేశారు. తదుపరి నిధులు చాల్లేదంటూ గుత్తేదారు చేతులెత్తేశారు. ఎలాగోలా తలుపు, కిటికీ ఊచలు వేసి పనులు నిలిపివేశారు. ఈ అసంపూర్తి గదిలోనే ఇటీవల పోలింగ్ కేంద్రం ఏర్పాటుచేసి పోలింగ్ నిర్వహించారు. ప్రహరీ ఉన్నా గేటు ఏర్పాటు చేయలేదు. పశువులు, ఇతరులు లోపలకు రాకుండా ఒక తడకను అడ్డంగా ఉంచారు. ఈ తడకే పాఠశాలకు రక్షణగా నిలుస్తోంది. ఈ అదనపు తరగతి గది నిర్మాణ పనులు పూర్తి చేయడానికి నిధులు రావాల్సి ఉంది. నిధులొస్తే గానీ పనులు చేయలేమని అధికారులు చేతులెత్తేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నిధులు మంజూరు చేసేలా కృషిచేసి, భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.